# ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

❑ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే) కు మెదక్ పట్టణ ప్రజలు సహకరించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పేర్కొన్నారు. ఆదివారం కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ ఇంటికి ఇట్టి సర్వే కు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ భవాని , యు డి ఆర్ ఐ శ్రీ జానయ్య, మెప్మా టిఎంసి సునీత మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం రూపొందించిన వివిధ వివరాలను చంద్రపాల్ ఎన్యుమరేటర్ మాధవి, మరియు మున్సిపల్ అధికారులకు వివరించడం జరిగింది.కాగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను పట్టణంలో ప్రతి ఇంటి నుండి సేకరించి ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం సూచించారు. పట్టణ ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం వచ్చినఎన్యుమరేటర్లకు సహకరించి వారి కుటుంబ వివరాలను అందించాలన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

❑ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలని

❑ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** శనివారం సంగారెడ్డి పట్టణంలోని రాం నగర్ కాలనీ,22 వ వార్డులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్యూమరేటర్ పాత్ర పోషించి సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు .

అనంతరం సంగారెడ్డి మండలం , కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటి కుటుంబ సర్వే, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు . ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియకి మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు . హౌస్ లిస్టింగ్ ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నరసింహ , ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి అటవీ , పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు జిల్లావ్యాప్తంగా 4500 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, వాటికీ అనుగుణంగా 3400 ఎన్యూమరేటర్ బ్లాక్లు గా ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు , రిజర్వ్డ్ ఎన్యూమరేటర్లను కూడా సిద్ధంచేయడం జరిగిందన్నారు . వీరందరికి సర్వే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ , ప్రతిమండలానికి ఒక జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా , ప్రతి నియోజకవర్గాని ఒక అధికారిని నియమించడం జరిగిందన్నారు . ఈ సర్వే రెండు వారాలలో పూర్తి చేసే విధంగా పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు కలెక్టర్ తెలిపారు . ఉదయం ఏడు గంటలకే ఈ సర్వే మొదలుపెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఈ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , మండల ప్రత్యేకాధికారి ఖాసీం బేగ్ , ఆర్డీ ఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు




నవభూమి

తెలంగాణ అనుబంధం

11 నవంబర్,2024 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# హామీలను వెంటనే అమలు చేయాలి

❑ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు






**ఖమ్మం, నవభూమి నవంబర్ 10:** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వజాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బర్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషిరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.

# పెద్దాసుపత్రిలో శిశువు మృతి

## కారకులపై కేసు నమోదు చేయాలంటూ కుటుంబీకుల ఆందోళన



**ఖమ్మం-నవభూమిబ్యూరో:** జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ గర్భస్థ శిశువు కన్ను మూసిన ఘటన ఆదివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన జగతి అనే గర్భిణి శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పురుటి నొప్పులతో ఖమ్మం పెద్దాసుపత్రికి వచ్చింది. అమెను చేర్పించుకున్న మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) వైద్యులు.. ప్రసవం జరిపించడం లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు. పురుటి నొప్పులు భరించలేక బాధిత గర్భిణి రోదిస్తున్నా వైద్యులు, సిబ్బంది పట్టించుకోలేదు. బాధిత గర్భిణి ఎంత వేడుకున్నా.. సాధారణ కాన్పు జరగాల్సిందేనంటూ భీష్మించారు. చివరికి ఆదివారం సాయంత్రం స్కానింగ్ సహా ఇతర పరీక్షల పేరుతో హడావిడి చేసి మృత శిశువును గర్భిణి, ఆమె బంధువుల చేతిలో పెట్టారు. దీంతో బాధిత గర్భిణి, ఆమె కుటుంబ సభ్యులు భోరున విలపించారు. దీంతో ఆగ్రహించిన వారి బంధువులు.. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతిచెందిందంటూ ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. యంత్రాంగం సర్దిచెప్పినా వారు సమ్మతించలేదు.

కారుకులపై కేసు నమోదు చేయాలంటూ పట్టుబట్టారు. ఆదివారం రాత్రి వరకూ మృత శిశువును తీసుకెళ్లకపోవ దంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బాధిత గర్భిణి కుటుంబ సభ్యులు మాట్లాడు తూ.. గత కేసీఆర్ ప్రభుత్వంలోనే ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో చావులే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి





**కౌడిపల్లి-నవభూమి:-** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద ఆదివారం సలాబత్ పూర్ గ్రామానికి చెందిన సలావుద్దీన్ ఏర్పాటుచేసిన కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ను నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టీ పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా అతిథులను ప్రోప్రైటర్ సలావుద్దీన్ బొకే, శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు ,జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రెడ్డి ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ధన్ సింగ్ , సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, లక్ష్మణ్ నాయక్, మహమ్మద్ నగర్ మాజీ ఉపసర్పంచ్ ఫారుక్ రైలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మా శేకులు, బీసీ సెల్ మండల ఆధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు స్వామి నాయి ధర్మసాగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవిందుపల్లి రాజు,నాయకులు ధన్ సింగ్ ,సందీప్ రెడ్డి,మొగుల గౌడ్, పర్వతాలు, నర్సింలు సలావుద్దీన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం తథ్యం: నాందేడ్ ప్రచారంలో మోహినొద్దీన్





**నర్సాపూర్ నవభూమి:** జాతీయ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందుకు గాను తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్ నేతృత్వంలో నాందేడ్ లో ఈ నెల 20 న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సౌత్ కానిస్టేన్సీ అభ్యర్థి మోహన్ అంబాడే తరపున ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలకు దోహదపడే విదంగా పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ పక్షాన ఎన్నికల మేనిఫెస్టో ను వివరిస్తు ప్రజల నాడిని పసిగడుతూ వెను వెంటనే సమాచారం ను అభ్యర్థి కి చేరవేస్తున్నట్టు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో అలాగే భూత్ కమిటీ అధ్యక్షుల సమావేశములో నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంతరావు చౌవన్ తొ కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ ముమ్మర ప్రచారం నిర్వహించారు.కచ్చితంగా అభ్యర్థుల గెలుపు కాయమని అయన దిమా వ్యక్తం చేశారు

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలాల్లో చేపల పంపిణీ



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట కొత్తూరు నందిగామ మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన 100 శాతం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి 100 శాతం రాయితీపై చేప పిల్లలను చెరువులు, కుంటలలో విడుదల చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ఆయా చెరువుల్లో పోసిన చేప పిల్లల ఎదుగుదలకు మత్స్యకారులు కృషి చేయాలని కోరారు. మత్స్యకారులకు చేపల వేటతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రతి నియోజకవర్గంలో లక్షలాది చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు కట్టించడమే కాదు, వాటి ఆలనా పాలనా చూసుకోవాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- శ్రీ కార్యసిద్ధి రామాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఆలయాలను కట్టించడమే కాదు వాటి ఆలనా పాలన జాగ్రత్తగా చూసుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. కేశంపేట మండల పరిధిలో లేమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ కార్యసిద్ధి రామాంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు సమాజానికి ఎంతో గొప్ప మేలు చేస్తాయని భక్తిశ్రద్ధలు ఉన్న ప్రాంతాలు ఎంతో సుభిక్షంగా వర్థిల్లుతాయని ఆయన అన్నారు. ప్రతినిత్యం ధూప దీప నైవేద్యాలతో ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరిలో అలవాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్ మండల అధ్యక్షుడు వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప నేతలు శశివర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, అను సుజా,భాస్కర్ గౌడ్ కొత్తపేట ఉస్మాన్, రమేష్,,అందే మోహన్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతోనే ఎవరు గొప్పవారు కాలేరు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొందుర్గు, చౌదరి గూడ ఉమ్మడి మండలాల ఎంఈఓ కిష్టారెడ్డి బదిలీ కార్యక్రమం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** సమాజంలో పుట్టుకతోనే ఎవరు గొప్పవారు కాలేరని ఎంతో కష్టపడి అనుకున్న లక్ష్యాలను సాధించి పదిమందిలో మంచి పేరు తెచ్చుకున్నప్పుడే గొప్పవారు అవుతారని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఏ.ఎస్.పి ఫంక్షన్ హాల్లో కొందుర్గ్, చౌదరి గూడెం ఉమ్మడి మండలాల ఎంఈఓ కిష్టారెడ్డి బదిలీపై శంషాబాద్ వెళ్ళిన సందర్భంగా ఉమ్మడి మండలం పిఆర్టియూ ఉపాధ్యాయు సంఘము వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. కిష్టారెడ్డి తో ఎంతో అనుబంధం ఉందని, ఎంతో నిబద్ధతతో ఆయన విధులు నిర్వహిస్తారని, ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. బదిలీలు సహజమని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఆ ప్రాంతానికి చేసిన సేవలు ఎల్లప్పటికీ గుర్తుండిపోతాయని కిష్టారెడ్డి కూడా విద్యాపరంగా ఎన్నో సేవలు అందించాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,జ్మమూద్ ఖాన్, అందే మోహన్, రాయికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి బోర్లను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**కుత్బుల్లాపూర్ , నవంబర్ 10: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని ఇందిరమ్మ కాలనీలో ఈరోజు సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోర్లను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు లక్ష్యమని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు ప్రెసిడెంట్ సోమరాజు భార్యను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బూచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు కామేశ్వరరావు సోమరాజు, నాయకులు భూషణ్ బాబి శ్యామ్, రాజు, జై కుమార్, శ్రీనివాసు, బాబు, లక్ష్మణ్, దిలీప్, లక్ష్మమ్మ, గోపాల్, ప్రభాకర్ రావు, లక్ష్మి, కలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ నాయక్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కేవలం 11 నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ నాయక్ కొనియాడారు. ఆదివారం ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్, బాలానగర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని శివ నాయక్ ప్రశంశించారు.

# గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా అడ్వకేట్ శర్మ నియామకం



**కల్వకుర్తి, నవంబర్ 10,(నవభూమి ప్రతినిధి):-** కల్వకుర్తి పట్టణంలో అడ్వకేట్ శర్మ ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహం నిర్మాణ కమిటీ కన్వీనర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భారతదేశంలో ప్రజల పాటగా, ప్రజల పక్షం నిలబడి తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పాటలు పాడిన వ్యక్తి ఉద్యమాల పోరాట పాట మన నుండి దూరమైన వారి పాట మాత్రం ప్రజల గుండెలో నిలబడి పోయింది.వారి ఆశాయాలు ఆలోచనలు ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.మన కల్వకుర్తి ప్రాంతంలో గద్దరన్న పాటతో చైతన్యవంతమైన వాళ్ళం, మన కల్వకుర్తి పట్టణంలో గద్దర్ నిర్మాణ%శీ% చేసుకోవడం కోసం ఆదివారం రోజు లక్ష్మణ శర్మ ఇంటి వద్ద కమిటీ సభ్యులు సామాలోచనతో విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేసుకుందామని కమిటీ తీర్మానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ సదానంద గౌడు,ళాకారుడు బొజ్జన్న. జక్క. గోపాల్, బిక్షపతి, నర్సింహులు. సంజీవ్,శేఖర్. జగన్. శ్రీకాంత్,మిడ్జిల్ శంకర్.రజిత.బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అద్యక్షులు గోపాల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు శేఖర్ తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**రాయపర్తి నవంబర్ 10 (నవభూమి ):** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక బిక్షపతి- అనసూర్య ల కుమార్తె అద్విక( రాజకుమారి) - అనుదీప్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తిరుమలాయపల్లి గ్రామ నాయకులు మరియు మండల నాయకులు .

# అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

## ■ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే







**ఆసిఫాబాద్ నవంబర్ 10,నవభూమి న్యూస్ :** జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కొనసాగుతున్న ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, నూతన ఓటరు నమోదు కొరకు ఫారం-6, అభ్యంతరాలకు ఫారం-7, సవరణలకు ఫారం-8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నూతన ఓటరు నమోదు కొరకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్. 2024పై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జిల్లాలో పర్యటించారని, ప్రతి అధికారి బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ■ ఆనందోత్సాహాలతో కేరింతలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న బాల్యమిత్రులు







**భీమారం ప్రతినిధి నవంబర్ 10 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా భీమారంలోని ఆనాడు చదువుకున్న పాఠశాలలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనానికి ఆహ్వానించుకున్న ఆనాటి ఉపాధ్యాయులను పూలతో అలంకరించిన వేదికపై పై శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం తమ చిన్ననాటి జ్ఞాపకాలను చదువుకున్నప్పుడు చేసిన అల్లరి చిల్లరి పనులన్నింటినీ నెమరు వేసుకుంటూ కేరింతల మధ్య చప్పట్లతో మిత్రులందరు ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకొని ఆనందాలు పంచుకున్నారు. మన అందరికీ విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల అందరితో కలిసి గడిపిన ఈరోజు జ్ఞాపకాలు మనం మర్చిపోలేని మధురానుభూతులుగా మన మదిలో చెరగని గుర్తులుగా ఉండాలని ఇలాంటి రోజు మళ్లీ మళ్లీ రావాలని కోరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గోశాల యజమాని, సూపర్వైజర్ వేధింపులు భరించలేక వర్కర్ ఆత్మహత్య



**కౌడిపల్లి-నవభూమి:-** శుభంకరి వృద్ధ గోశాల యజమాని సూపర్వైజర్ వంజరి శ్రీనివాస్ వేధింపులకు గోశాలలో పనిచేస్తున్న లల్యా ఆత్మహత్య సంఘటన మండలంలో శనివారం వెలుగు చూసింది పోలీసుల వివరాలు ఎలా ఉన్నాయి మండలంలోని కుషన్ గడ్డ తాండకు చెందిన మూడవత్ లాల్య (48) రెండు సంవత్సరాలు నుంచి శ్రీ శుభంకరి వృద్ధ గోశాలలో పశువులను మేపడానికి పనిచేస్తున్నాడు కొన్ని రోజుల క్రితం గోశాల యాజమాన్యం లాల్యాను పని నుంచి తొలగించారు కుటుంబ సభ్యులు పనిలోకి తీసుకోవాలని కోరగా తిరిగి 8 రోజుల క్రితం పనిలో పెట్టుకున్నారు, గోశాల యజమాని సూపర్వైజర్ ఇరువురు కలిసి బాధితుని పని విషయంలో ఇబ్బందులకు గురి చేయడంతో భార్య బుజ్జికి చెప్తూ బాధపడేవాడని తెలిపారు ఈనెల 8వ తేదీ రాత్రి పనికి వెళ్లి తిరిగి ఉదయం ఇంటికి రాలేదు. భార్య కుటుంబ సభ్యులు గోశాల మధ్యకు వెళ్లి చూడగా గోశాల ఆవరణలో ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ ఉన్న లాల్య మృతదేహం కనిపించింది.

భర్త మరణం పై గోశాల యజమాని సూపర్వైజర్ శ్రీనివాసులపై వ్యక్తం చేస్తూ వృత్తిని భార్య బుజ్జి శనివారం కౌడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

# ముగిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విదేశీ పర్యటన

## విమానాశ్రయంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన విజయ్ రాథోడ్




**కల్వకుర్తి,నవంబర్ 10,(నవభూమి న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):-** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది,ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ కు చేరుకోగా శంషాబాద్ ఎయిర్ పార్ట్ లో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఘన స్వాగతం పలికారు.ఈ నెల 4వ.తేదీన ఆయన విదేశీ పర్యటన ప్రారంభమైంది 6 రోజుల పాటు లండన్ లో పర్యటించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగన్.రమేష్. శివ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ టీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా యాదగిరి మాదిగ నియామకం



**కల్వకుర్తి, నవంబర్ 10,(నవభూమి ప్రతినిధి):-** ఎమ్మార్పీఎస్ టీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా నల్లవారు పల్లి గ్రామ వాసి యాదగిర మాదిగను జిల్లా ఇన్చార్జిగా నియమితులయ్యారుశనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో యాదగిరి మాదిగను నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జిగా నియమక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాపయ్య మాదిగ మాట్లాడుతూ ఏ బి సి డి వర్గీకరణ కోసం ఉద్యమంలోయాదగిరి మాదిగ 20 సంవత్సరాలగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని సీనియర్ నాయకుడిగా వారిని గుర్తించి ఇన్చార్జిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ తెలిపారు.అనంతరం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఇన్చార్జి అప్పగించినందుకు మేడి పాపయ్య మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులిజాల గెలువగుర్రాల శ్రీనివాస్,కేదాసి మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# పజా సేవలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 10: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# కష్టం ఉందంటే కమ్యూనిస్టులు గుర్తుకొస్తారు

- తెలంగాణ రాష్ట్ర సిపిఎం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- కేంద్రంలో బిజెపి మత ప్రచారాలను మానుకోవాలి
- ప్రజావ్యతిరేకాలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తాం
- రాష్ట్ర సిపిఎం నాయకులు

**వీపనగండ్ల, నవంబర్ 11 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభ లో తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ప్రజలకు కష్టం వచ్చిందంటే ముందుగా కమ్యూనిస్టు పార్టీల వైపు చూస్తారని ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న ముందుండి పోరాడే ఏకైక పార్టీ సిపిఎం పార్టీని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు అలుపెరుగని పోరాటం చేసి ఏకైక పార్టీ సిపిఎం అని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరోగ్య పథకాలను అమలు చేయలేకపోయారని వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో బడా బాబులు అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చడం మంచిది కానీ ఎంతో కష్టపడి పైసా పైసా కూడా పెడుతూ నిర్మించుకున్న పేద మధ్యతరగతి ఇళ్లను కూల్చడం సబబు కాదని తెలిపారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులను వదిలేసి పేద మధ్యతరగతి కుటుంబాలను రోడ్డుపాలు చేయడం మంచిది కాదని అన్నారు. అక్రమ నిర్మాణ లకు బాధ్యులైన మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులను వెంటనే చట్టపరంగా శిక్షించాలని కోరారు. మూసి నది ప్రక్షాళన పేరుతో మూసి నదిని సుందరవదనంగా తయారు చేస్తున్నడు మంచిదే కానీ మూసీ నది చుట్టూ బ్రతుకుతున్న పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 50, 70 ఏళ్ల కిందట నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన ఎస్టీ ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అని చెప్పుకుంటున్న కుల గణన లెక్కింపును అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేసి ఉంటే బాగుంటుందని ప్రభుత్వానికి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు పనిచేసిన కేసీఆర్ చేసిన ప్రజా వ్యతిరేక పనులను మరియు ఆకర్షణీయమైన పథకాలు పెట్టడమే కానీ అమలు చేయలేదని, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు అని చివరికి కెసిఆర్ తన ప్రభుత్వాన్ని పార్టీని బందు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా చేసుకోవాల్సిన అవసరం ఏర్పడే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. రామగుండం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకుంటున్నప్పుడు కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలను గాని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని ఇది ప్రజాస్వామ్యంగా మంచి పద్ధతి కాదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తుందని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత భారతదేశంలోని ప్రతి పౌరుని మీద ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మెజారిటీ లేకపోయినా ఎంపీ ఎమ్మెల్యేల తో కుమ్మక్కై ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇది ప్రజాస్వామ్య భారతదేశానికి మంచి పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన పరిపాలన చేసేది ఒక బీజేపీ ప్రభుత్వం అని తొందరలోనే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంబానీ అదానీ లకు దేశ సంపదను మొత్తం కట్టబెడుతున్నారని, రైతులకు మాత్రం రుణమాఫీ చేయడం చేతకాని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్లు రూపాయలు మాఫీ చేస్తుందని అన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇంజనీర్ కావాలంటే కోటి రూపాయలు, వైద్యులు కావాలంటే 20 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక పరిస్థితి సరిగా లేక చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గం ఉద్యమాలకు పుట్టినిల్లు అని ఈ ప్రాంతాల నుండి ఎంతోమంది ప్రజల కోసం తమ ప్రాణాలను కోల్పోయి అమరులయ్యారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే ప్రజలను కలుపుకొని పోరాటం చేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, కిల్లె గోపాల్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్, మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, నాగిరెడ్డి, మండ్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు










# మిలటరీ శ్రీనివాస్ రెడ్డి గృహప్రవేశం

- హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కేపీ, మాజీ ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి హాజరు

**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఫరూఖ్ నగర్ మండలం ఏలికట్ట గ్రామానికి చెందిన మిలటరీ శ్రీనివాస్ రెడ్డీ గృహప్రవేశం సందర్భంగా ఆయనను కలుసుకుని నూతన గృహప్రవేశం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి దంపతులు, ప్యాట అశోక్ అదే విధంగా జర్నలిస్ట్ కేపీ, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి తదితరులు గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతు గర్జన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## మండల, యువత అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సంతోష్ రావు



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం నాడు నర్సాపూర్ శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునితా లక్ష్మారెడ్డి మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు తునుకు పల్లి సంతోష్ రావులు కృతజ్ఞతలు తెలిపారు.మండలానికి చెందిన రైతు సోదరులు, తాజా మాజీ ఎంపీపీ , జడ్పీటీసీ , మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్ లు భారాస నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల రైతు సోదరులకు భారాస పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అదిష్టానం ఏ పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు

# 2025 నాటికీ 87శాతం భారతీయులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం



**కల్వకుర్తి నవంబర్ 10,(నవభూమి ప్రతినిధి):-** భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలు దాదాపు గా కల్తీ పాలు అని తేలింది. భారతదేశం లో విక్రయించే పాలలో 68.7శాతం కల్తీ జరుగుతుంది.వీటిని వాడటం వలన డబ్ల్యూ.హెచ్.ఓ 2025 నాటికీ 87 శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది.ఈ కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం కాయంకేవలం సిటీ లలోనే కాదు.ప్రతి పల్లెటూరులో ఈ కల్తీ పాల వ్యాపారం చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా,పెట్రోలియ్మ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు. వారి పని అక్రమ సంపాదించడమే తనిఖీ చేసిన అధికారులకు కొంత సొమ్ము ముట్ట చెప్పడంతో అధికారులు మౌనం వహిస్తున్నారు. అధికారులె కాదు, సామాన్యులు కూడా వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరి పై ఉంది.అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు,ఆవులు ఉన్నాయి. ఎన్ని పాలు ఉత్పత్తి అవుతున్నాయి.ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి.అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

# నవ వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**రాయపర్తి నవంబర్ 10 (నవభూమి ):** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక బిక్షపతి- అనసూర్య ల కుమార్తె అద్విక( రాజకుమారి) - అనుదీప్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తిరుమలాయపల్లి గ్రామ నాయకులు మరియు మండల నాయకులు ఈ కార్యక్రమంలోఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్ర బోయిన వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు పాశం నరోత్తం రెడ్డి, గజవెల్లి రామ శేఖర్, మచ్చ కుమారస్వామి, ఆడెపు నరసింహ రాములు, ఎనగందుల సోమేశ్వర్, మెరుగు రంజిత్ గౌడ్, వశపాక ఎల్లయ్య, వశపాక కొమురయ్య, బరిగల బాబు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వీపనగండ్ల మండల కేంద్రం మార్మోగింది..

# సిపిఎం జిల్లా 3 మహాసభలు

■ జిల్లా పరిధిలోని వివిధ మండల నుండి తరలివచ్చిన సిపిఎం పార్టీ శ్రేణులు, వీధులలో తిరుగుతూ భారీ ర్యాలీ నిర్వహించిన సిపిఎం రాష్ట్ర నాయకులు








**వీపనగండ్ల నవంబర్ 11 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) జిల్లా మూడో మహాసభలు భారీ బహిరంగ ప్రదర్శనతో ప్రారంభమైంది. సుత్తి కొడవలి చుక్క ఎరుపు రంగు జెండాలతో వీపనగండ్ల మండల కేంద్రం ఎరుపు సంద్రంలా కనిపించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నినాదాలతో ఆదివారం వీపనగండ్ల మండల కేంద్రం మారు మ్రోగింది. జిల్లా పరిధిలోని వివిధ మండల కేంద్రాల నుండి తరలివచ్చిన సిపిఎం పార్టీ శ్రేణులు, మహిళలు, ఆంధ్ర ప్రజానాట్యమండలి కళాకారుల డప్పు లతో, పాటలతో వీధులలో తిరుగుతూ భారీ ర్యాలీ చేపట్టారు.భారీ ర్యాలీలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ... కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటులో బిల్లు చేపట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయాలు విరమించుకోవాలని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని వారు అన్నారు. అమరవీరుల ఆశయాలను గుర్తు చేస్తూ వారి ఆశలను సాధిస్తామని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్, మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, దయపు మురళ్లి,జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, నవీన్ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన సిపిఎం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సెలవు దినాల్లో సైతం సర్వే నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు







**భీమారం ప్రతినిధి నవంబర్ 10 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు నిన్న సెలవు దినములు అయినప్పటికీ సెలవు రోజుల్లో సహితము ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు, పంచాయితి కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు,ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కొనసాగిస్తున్నారు. ఆదివారం రోజున జైపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించుచున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే - 2024 ను మండల పంచాయితీ అధికారి శ్రీపతి భాపురావు పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీపతి బాబురావు మాట్లాడుతూ ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాలు, ఫోన్ నంబర్లు, ఇంటిలో వున్న కుటుంబ సభ్యుల వద్ద వుంచుకుని సర్వేకు వచ్చిన వారికి తప్పకుండా వివరాలు ఇచ్చి సహకరించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే ఎన్యుమారెటర్లు గ్రామంలో ప్రతీ ఇంటిని సర్వే చేయాలని, తప్పులు దొర్లకుండా సకాలంలో సర్వే పూర్తి చేయాలని పంచాయితి కార్యధర్శులకు మరియు ఎన్యుమారేటర్లకు సూచించారు. ఈ పర్యటనలో మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపురావు మరియు ఆయా గ్రామాల పంచాయితి కార్యదర్శులు బి.ఉదయ్, ఏ.సుమన్, సురేష్, రాకేష్, సత్యనారాయణ, విష్ణు, రజిత, తిరుమల, పావని,మరియు ఎన్యుమరేటర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల నూతన పెద్ద మనిషిగా అన్నవేన సారయ్య ఏకగ్రీవ ఎన్నిక

**భీమారం ప్రతినిధి నవంబర్ 10 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో ముదిరాజుల కాలనీలో యాదగిరి ధర్మయ్య ఆధ్వర్యంలో ముదిరాజుల పెద్దమనిషిగా అన్నవేన సారయ్యను, మరియు ముదిరాజుల సంఘం యూత్ ప్రెసిడెంట్ గా సుంకరి మహేష్ ను, ప్రచారకర్తగా పిట్టల రాజన్నను ముదిరాజ్ సంఘం సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పెద్దమనిషి అన్నవేన సారయ్య ను, యూత్ ప్రెసిడెంట్ సుంకరి మహేష్ ను, ప్రచారకర్త పిట్టల రాజన్న లను శాలువాతో సత్కరించి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నవేన సారయ్య మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకొని మాకు ఈ గౌరవాన్ని ఇచ్చినందుకు సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ముదిరాజుల అందరూ ఐక్యతగా ఉండి అభివృద్ధి పనులన్నింటికీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి రాములు, దాసరి స్వామి, సుంకరి రాకేష్, బొంతల రాజ్ కుమార్, సుంకర



రాజన్న, పెండ్యాల మధు, మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర బీఆర్ఎస్‌ది

- రెండు పర్యాయాలుగా అధికారంలో ఉండి ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు నిధులు మాటలకే పరిమితమాయే..
- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంతమంది కల్పించారు..
- రచ్చబండ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులను అడ్డుకున్నది ఆనాడు మంత్రి హోదాలో సునీత లక్ష్మారెడ్డి కాదా..
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ నిలదీత



**నర్సాపూర్ నవభూమి:** కుల్చారం మండల కేంద్రంలో శనివారం జరిగిన రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు సి ఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు.నిధులు నీళ్లు నియమాకాలపై మొదలైన ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమం లో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వంను మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడేనైతికహక్కుమీకులేదనిఆరోపించారు.ఏనాడునిధులు,నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం గాని ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ చరిత్ర మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేదితెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈరోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని హోదాలు గాని ఆస్తులు గాని ఎక్కడివని నేను ప్రశ్నిస్తున్నా.ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి నర్సాపూర్ అసెంబ్లీ కి ఒరగా బెట్టిందేమిలేదని విమర్శించారు.నీ ముసలి కన్నీరుకి ఏ రైతు గాని ఏ నిరుద్యోగు గాని ఏ తెలంగాణ మేధావులు కానీ తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేసావని మేము అడుగుతున్నాం.ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపుర్ ఆయకట్టు కు 100 కోట్లు వెచ్చించి తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్లరూపాయలుఏమైయ్యాయనిఅడుగుతూన్నాం.అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పవలసిందిగా కోరుతున్నాం.మీరు కొల్చారం వచ్చి ఉన్నయి లేనట్లు లేనిది ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయమాటలు చెప్పి మీ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మంత్రి హోదాలో కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను ఉద్యమం చేసే ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి. స్థానికంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులను తాలూకా నాయకులను అందరినీ పక్కనపెట్టి మీ ప్రజల కోసమే అంటూ అభివృద్ధి కోసం మాయ మాటలు చెప్పి పార్టీ మారి బిఆర్ఎస్ పార్టీలో చేరి ఈరోజు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయి ముందుగా ఉన్న ఉద్యమ నాయకులను విస్మరించడం ఎంతవరకుసబబనినేనుమిమ్మల్నిఅడుగుతున్నాను.మలిదశ ఉద్యమంలో కొల్చారం మండలంలో ఎంతో మంది మేధావులు నాయకులు ఉద్యోగస్తులు ఉద్యమంలో పాల్గొన్నారు.అలాంటి వ్యక్తులు ఈరోజు చేపట్టిన రైతు దీక్షలో ధర్నాలు ఉన్నారని మిమ్ములను అడుగుతున్నా.మీ 10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టిందేం లేదు ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది లేదు ఒక దళితునికి దళిత బంద్ ఇచ్చింది లేదుమండల కేంద్రానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచింది కూడా లేదు మీరు కల్లబొల్లి మాటలు మాట్లాడడం మానేసుకొని..కొల్చారం అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యేకు సూచించారుఅధికారంలో ఉన్న లేకున్నా ఒకే నినాదం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కొల్చారం మండలం పై ప్రత్యేక దృష్టిసారించి గడిచిన ఎనిమిది నెలల కాలంలో స్థానిక నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలోరెండు కోట్ల రూపాయల వరకులను కూడా నిధులు తెచ్చి పలు గ్రామాల్లో అభివృద్ధికిసహకరించింది కాంగ్రెస్ పార్టీకొంతమంది స్థానిక నాయకులు కనీసం వాళ్ళు గ్రామాల్లో వార్డ్ మెంబర్ స్థాయి పనికిరాని వారు ఈరోజు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణ చేయడం చేస్తున్నారు. వారికి ఒకటే సూచన చేస్తున్న దమ్ము ధైర్యం ఉంటే మీరు మీ గ్రామాలలో మీ స్థాని నాయకత్వాన్నిబలపరుచుకోవాలని.ముఖ్యమంత్రి స్థాయిపై విమర్శలు చేసే నైతిక హక్కు మీకు లేదు. లేనిపోని ఆరోపణ చేసి ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని. ముఖ్యమంత్రి గడిచిన 8 నెలల కాలంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచి దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్యారెంటీ లపై ప్రజలకు అబద్దాలు చెప్పడం మీకు న్యాయం కాదని . గత తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి మీరు రెండుసార్లు రుణమాఫీని చేయకుండానే డబుల్ బెడ్ రూమ్ పేరుతో గదె నెక్కారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నైనా కొల్చారం మండలం లోనైనా ఎక్కడైనా డబుల్ డబుల్ బెడ్ రూమ్. ఇచ్చినట్టు మరొక రైతుకు వంద శాతం రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తారా మీరు.. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే ఒకటే సూచన చేయదలుచుకున్నాము గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మంత్రి హోదాలో పనిచేసి ఈరోజు నిజమైన తెలంగాణ ఉద్యమ నాయకులను బొందపెట్టి వాళ్ళ సమాధులపై కుర్చీ వేసుకొని కూర్చుని ఈరోజు కొల్చారం మండల కాంగ్రెస్ కేంద్రంలో మీ మాయ మాటలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారు దీన్ని నరసాపూర్ నియోజక ప్రజలకు గమనిస్తూనే ఉన్నారు ఎందుకంటే మీ రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ లాంటి కన్నతల్లి పార్టీని విమర్శిస్తున్నారు .అది మీ విజ్ఞతకు వదిలేస్తున్నాం. అయినా సరే ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధి విషయంలో అని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో ముందు పోతూ గడిచిన తొమ్మిది నెల కాలంలో కూడా ఇచ్చిన హారుగారంటీలో కూడా 99 శాతం అమలు చేసే దిశగా అమలుపరుస్తూ మునుముందు ఇచ్చిన ఆరు హామీలను సంపూర్ణంగా అమలు చేసిన సత్త తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే ఉంది అని చెప్పిన ఏకైక వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తూ మీ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు చేయలేకపోతున్నామని మీ గుర్తు రాలేదా. ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కి ఏ ఒక్క హామీ కూడా పూస్తే నెరవేర్చకుండా తొమ్మిదిళ్లు అధికార దాహంలో వేలకోట్ల అప్పులతో తెలంగాణపై రుద్ది మీ కుటుంబ ఆస్తులు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెంచుకొని మీ కుటుంబ ఆస్తులను కాపాడుకోవడానికి కొంతమంది పార్టీ మారి పార్టీలో గెలిచి ఈరోజు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకొని అభివృద్ధికి సహకరించి ముఖ్యమంత్రిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా వదలమని తెలంగాణ కాంగ్రెస్ వాదిగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా హెచ్చరిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, . గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, డాక్టర్ బాలరాజ్ ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్, అట్లూరి అనిల్ కుమార్, వరిగంత మాజీ సర్పంచ్ శ్రీకాంత్, .స్వామి, అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్, . మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భీమారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసిన ఎస్ఐ కే.శ్వేత



**భీమారం ప్రతినిధి అక్టోబర్ 10 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారిపై పోలీసులు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే.శ్వేత మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా, మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపె వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 10 ఏళ్లలో దళితులకు చేసిందేమిటి....?

- మండలంలో మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్‌లు ఎక్కడ...?
- ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు హరీష్ రావు మానుకోవాలి
- ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్



**నర్సాపూర్ నవభూమి** :10 ఏళ్ల పాలనలో కొల్చారం మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించారు. శనివారం నాడుజరిగిన కొల్చారం రైతు గర్జన సభలో, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రుణమాఫీ, రైతు భరోసా రాలేదు అని మాట్లాడిన సందర్భంగా ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ మాట్లాడుతూ ,రుణమాఫీ ఖచ్చితంగా అవుతుంది, రైతు భరోసా డిసెంబర్ లోపు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చిందో నెరవేరస్తుందని ధీమా వ్యక్తం చేశారు,కానీ గత 10 సంవత్సరాల కాలంలో మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ , మూడెకరాల భూమి ఎక్కడైనా వచ్చిందో చెప్పాలని వారు హరీష్ రావుకు సవాల్ విసిరారు.కొల్చారం మండలంలో ఉన్నటువంటి దళితులను దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్, మూడెకరాల భూమి అని మోసం చేసి వాళ్ళ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన నాటి జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్ రావు ఏ మొఖం, పెట్టుకొని కొల్చారంకు వచ్చారో తెలుపాలని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, ధర్నాలు రాస్తారోకోలు, జైలు పాలు మరియు ప్రాణ త్యాగాలకు లెక్కచేయకుండా సెల్ టవర్ ఎక్కి జై తెలంగాణ అని నినదించినటువంటి ఉద్యమకారులకు మీరు ఏమి ఇచ్చి రుణం తీర్చుకున్నారో తెలిపాలన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ మానుకోవాలని హితవు పలికారు.

## నిరుపేద వికలాంగుడికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 10 (నవభూమి ప్రతినిధి ):** ? రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లంద గ్రామానికి చెందిన నీరుపేద వికలాంగ అభ్యర్థి దొరగాల నర్సయ్యకోరడంతో అతని అభ్యర్థన మేరకు ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వెహికల్ ను అందించడం జరిగింది, మట్టపల్లి రాకేష్ అనారోగ్యంతో బాధ పడుతున్న సందర్భంగా అతన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ,పార్టీ ముఖ్య నాయకులు బేతి సాంబయ్య, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, నాలామాష సారయ్య, కోలా సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు: ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి,నవంబర్ 10,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామ శివారులో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేసినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే తెల్లవారుజామున జీడిపల్లి శివారులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లకు మూడు ఇసుక ట్రాక్టర్లు ఎదురు రాగా అట్టి ట్రాక్టర్లను పరిశీలించి ఎలాంటి అనుమతులు లేవని,ఎల్లికట్ట గ్రామ శివారులోని దుందుభివాగునుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తెలుసుకొని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది ఎస్ఐ తెలిపారు. అనంతరం ఫిర్యాదు అందిన వెంటనే అట్టి ట్రాక్టర్ల పై మరియు అట్టి ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లు వీరే కావున ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగినది అని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.ఎంతటి వారైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై మాధవరెడ్డితెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయతే - విద్యా విలువ.



ఆరు నూరైనా విద్యా విలువలే వ్యక్తి లక్ష్యాలైనప్పుడు.. ఆ వ్యక్తి నడక సత్పురుషుని నడతై ! మంచి చెడుల విచక్షణం జీవితాదర్శమై ! మనోఫలకమే చివరకు తెరిచిన పుస్తకమవుతుంది. ఎంత ఎదిగినా విద్యా మార్గాలు ఒదిగే ప్రవర్తనదారులైనప్పుడు,, శీల నిర్మాణం శాంతి స్వరూపమై! మోక్ష సాధనాల గెలుపు నైతికతయై ! దేశ సంస్కృతే .పూర్ణంగ పెంచిన వారసత్వమవుతుంది ఎంత నేర్చినా విద్యాగమ్యాలే వ్యక్తిగమన మైనప్పుడు. శాస్త్రీయ శోధన జీవన నైపుణ్యమై ! గెలుపోటముల సమీక్ష అనుభవాదర్శమై ! అస్తిత్వమే, తత్వంగ నిరూపిత సత్యమవుతుంది. సత్యం శివం సుందరాలే విద్యాదర్శా లైనప్పుడు .్యక్తి సానుభూతి తథానుభూతియై ! సమత మమతల రూపకల్పన సౌందర్యమై !భారతీయవిద్యయే. జ్ఞానంగ శాశ్వత ప్రమాణమవుతుంది. నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా

**మృదుల, అధ్యాపకురాలు.**

# జీతాలు అందక 'అతిథులు' బతికేది ఎట్లా?

- ఉద్యోగ భద్రత కల్పించి 'గెస్టు లెక్చరర్స్'కు న్యాయం చేయాలి
- గెస్ట్ లెక్చరర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడ్, ఉద్యోగ భద్రతే అతిథులకు శ్రీరామ రక్ష
- హైకోర్టు ఉత్తర్వుల మేరకు 1654 మంది జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రతకల్పించాలి
- తాజాగా 1392 జూనియర్ లెక్చరర్స్, నియామకాలతో ప్రమాదంలో గెస్టు లెక్చరర్స్
- 10 ఏండ్లుగా పనిచేస్తున్న, గత ప్రభుత్వం కనీస గుర్తింపు ఇవ్వలేదు.
- రెగ్యులర్ ,కాంట్రాక్టు లెక్చరర్స్‌తో సమానంగా పనిచేసిన శ్రమ దోపిడీకి గురి
- 5 నెలల పెండింగ్ వేతనాలు, వెంటనే చెల్లించాలి.
- 72 పిరియాడ్స్ విధానాన్ని రద్దుచేసి 12 నెలల కన్సాలిడేటే పే ఇవ్వాలి.
- సూపర్ న్యూమరీ పోస్టులు గా మార్చి గెస్టు లెక్చరర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి
- గెస్ట్ లెక్చరర్స్ సంఘంరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, అయిల్ సదానందం గౌడు విజ్ఞప్తి








**కల్వకుర్తి, నవంబర్ 10,(నవభూమి ప్రతినిధి):-** "గెస్టు లెక్చరర్స్...అరిగోస పడుతున్నారు, ఉద్యోగ భద్రతలేక,5 నెలలుగా జీతాలు అందక,అతిథి బతికేదెట్లానిగోసరిల్లుతున్నారు.దసరా,దీపావళి పండుగ పూట నరకం అనుభవిస్తున్నారు. అతిథులు కష్టాల సుడిగుండంలో కొలం ఎల్లదీస్తున్నారు.గత 10 ఏండ్లుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో సమర్ధవంతంగా విద్యను బోధించి విద్యార్థుల సంఖ్యను పెంచి రికార్డు స్థాయిలో రిజల్ట్స్ తెప్పించి పూరిగుడిసేలో ఉన్న పేదింటి బిడ్డలకు స్టేట్ లేవల్ ర్యాంకింగులతో ప్రభుత్వ ఇంటర్ విద్య బలోపేతానికి గెస్టు లెక్చరర్స్ 10 ఏండ్లుగా కృషి చేస్తున్నారు.గత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి గెస్టు లెక్చరర్లకు అన్యాయమే చేసింది. తాజాగా 1392 జూనియర్ లెక్చరర్ల నియామకాలు గెస్టు లెక్చరర్స్ మెడమీద కత్తిలా వ్రేలాడుతుంది. తమ ఉద్యోగాలు ఉంటాయో.. ఊడుతాయో అనే అందోళనలో రోజులు వెల్లదిస్తున్నారు.ప్రభుత్వం పట్టింపు లేని తనంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1392 మంది అతిథి అధ్యాపక కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఉద్యోగాలు ఉంటాయో పోతాయో... జీతాలు ఇస్తరో ....అడిగి అడిగితే మెడలు పట్టి బయటకు పంపిస్తారేమోనని దినదిన గండంగా పనిచేస్తున్నారు. అతిథుల అరిగోస తీరాలంటే ఉద్యోగ భద్రత కల్పించడమే పరిష్కారం అంటున్నారు మేధావులు విద్యావేత్తలు సూచిస్తున్నారు.తెలంగాణలో ప్రజాపాలన కొనసాగిస్తున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టు తీర్పు ప్రకారం ఎం టి ఎస్ (మినిమమ్ టైం స్కేల్) కల్పించాలి లేదంటే సూపర్ న్యూమరీ పోస్టుల్ని క్రియేట్ చేసి 1392 మంది అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి "అతిథుల జీవితాల్ని" కాపాడాలని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "త్రిమెన్ కమిటీ" ద్వారా శాస్త్రీయబద్దంగా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131 /2023 ఉత్తర్వుల ప్రకారం ఎం టి ఎస్(మినిమమ్ టైం స్కేల్ ) ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిల్ సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**వినతి పత్రాలు అందించాము**

హైకోర్టు ఆర్డర్ కాపీలను సియం రేవంత్ రెడ్డి ఆఫీసులో,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి,తెలంగాణ ఉద్యమ రథసారథి ఎమ్మెల్సీ కోదండరాం కు,మంత్రులు శ్రీధర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికిహైకోర్టు ఆర్డర్ కాపిని చేయడం జరిగిందని గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడ్ తెలిపారు.సమస్య న్యాయ బద్దమైంది ,కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మీ గురించి చెప్పినం,మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు.

**ఉమ్మడి పాలమూరు జిల్లాలోని**

నాగర్ కర్నూల్ జిల్లాలో, 15 కాలేజీల్లో 73 మంది,
పాలమూరు జిల్లాలో 13 కాలేజీల్లో 63 మంది,
వనపర్తి జిల్లాలో 12 కాలేజీలో 47మంది,
గద్వాల జిల్లాలో, 8 కాలేజీలో 35 మంది,
నారాయణ పేట జిల్లాలో, 8 కాలేజీలో 32 మంది,
ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మొత్తం 56 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 242 మంది గెస్ట్ లెక్చరర్స్ విధులు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో405ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1654 మంది పనిచేస్తున్నారు.

**చాలీచాలని జీతాలతో జీవితాలు బుగ్గిపాలు**

కార్పొరేట్ కాలేజీలు దాటికి కుదేలైపోతున్న ప్రభుత్వ ఇంటర్ విద్యాసంస్థల్ని బలోపేతం చేయడానికి ఇంటర్ విద్యార్థి కార్ల సూచనలతో గత 10 సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో అంకితభావంతో సమర్థవంతంగా పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచుతు ,రికార్డ్ స్థాయిలో ఇంటర్ రిజల్ట్స్ తెప్పించడములో గెస్టు లెక్చరర్స్ కృషి బలమైంది.గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్ పై వివక్ష పూరితంగా వ్యవహారించింది. చాలిచాలీచాలని జీతంతో సంవత్సరంలో 7,8 నెలలు మాత్రమే జీతం ఇస్తు అనేక ఇబ్బందులకు గురిచేసింది.జీతాలు లేక జీవితాలు ముదుకు సాగక కుటుంబ భారంతో కొట్టుమిట్టాడుతు అభద్రతా భావానికి గురై వనపర్తి, వెల్ధండ,మెదక్, కొల్లాపూర్ లో 5 మంది గెస్ట్ లెక్చరర్స్ మరణించడానికి కారణమైనది.

**రేవంతన్న గెస్టు లెక్చరర్స్ కు న్యాయం చేయండి**

ప్రస్తుత నేటి ప్రజా ప్రభుత్వము సియం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కగా పాలిస్తు ప్రజలకిచ్చిన హామీలను నెరవేస్తుంది. ఎలక్షన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారము అతిథి ఆధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తరం ప్రకారం ఎం టి ఎస్ గా మార్చాలని లేదంటే మంత్రి శ్రీధర్ బాబు చెప్పిన ప్రకారం సూపర్ న్యూమరీ పోస్టులతో న్యాయం చేయాలని మేధావులు, విద్యావేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కోసం కౌన్సిలర్ శ్రావణికి ఆహ్వానం



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** జానంపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపురం కార్యక్రమం కోసం స్థానిక పదవ వార్డ్ కౌన్సిలర్ కే. శ్రావణి, జమ్రుత్ ఖాన్ ని నిర్వాహకులు ఆహ్వానించారు. కార్యక్రమం నిర్వాహకులు ఉత్సవ కమిటీకి చెందిన కుడుముల శివయ్య లక్ష్మీనరసింహ మహేందర్ కోట్ల రవి యాదిరెడ్డి మల్లేష్ ఆనంద్ మనోజ్ వెంకటేష్ రాజు తదితరులు కౌన్సిలర్ శ్రావణి కలుసుకొని ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన పోస్టర్ ను ఆమెకు అందజేశారు.

## ఘనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్ జన్మదిన వేడుకలు

### జ్ఞాపికను బహుకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులు యండి.అమేర్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గూడ వీరేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు.. ఈ సందర్భంగా యూత్ నాయకులు ఎండి.అమేర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ విరేష్ కు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డోలారోహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మున్సిపల్ పరిదిలోని బీ ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, మాజీ ముడా డైరెక్టర్ శ్రీకాంత్ మ్యానకొడలి డోలారోహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకొల్ల లక్ష్మారెడ్డి ఆదివారం హాజరై చిన్నారికి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



## మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి పోక్సో ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- అత్యాచార బాధితురాలకు అవగాహన కల్పించే ప్రయత్నం.
- జిల్లా ఎస్పీ రూపేష్ చెన్నూరు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి::** యూనిసెఫ్, నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం పోక్సో విక్టిమ్ కు అందించవలసిన తక్షణ చర్యలపై మెడికల్ ఆఫీసర్స్, యస్.హెచ్.ఒ. లకు జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఒరియంటేషన్ కార్యక్రమం: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నియంత్రించడానికి అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న పోక్సో నేరాలలో బాధితులకు అందించే సేవల అమలులో పోలీసు శాఖ ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరించారు. అనంతరం నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ మాట్లాడుతూ... అన్ని శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు సత్వరన్యాయం చేయగలమన్నారు. ఒక పోక్సో కేసును నిర్ధారించడానికి విద్యా శాఖ ఇచ్చే బోర్న్ ఆఫ్ ఐడి కీలకం అని, అదేవిధంగా ఎలాంటి సమయంలోనైన స్పందించి, మెడికల్ ఎగ్జామినేషన్ మెడికల్ శాఖ మరియు బాధితులకు షెల్టర్ కల్పించేందుకు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇలా వివిధ శాఖలు కలిసి పని చేసినప్పుడే బాధితులకు సత్వరన్యాయం చేయగలమన్నారు.

యస్.హెచ్.ఒ లు ఫీల్డ్ లెవల్లో ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై అడిగిన ప్రశ్నలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ డా. సుధా (యఫ్.యస్.ఎల్.డిపార్ట్మెంట్) వివరణతో కూడిన సమాధానాలు చెబుతూ.. అధికారులకు అవగాహన కల్పించారు యూనిసెఫ్ డేవిడ్ రాజు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండనివారందరూ బాలలుగా గుర్తించ బడతారని అలాంటివారు నేరం చేసినట్లయితే వారిని సిసిఎల్స్ గా పరిగణించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాలకృష్ణ, యునిసెఫ్ ప్రోగ్రామ్ మేనేజర్ డేవిడ్ రాజ్, డా. సుధా యఫ్.యస్.ఎల్. డిపార్ట్మెంట్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్ జిల్లా పోలీసు అధికారులు, డిజిపిఓ రత్నం. సిడబ్ల్యుసి ఇంచార్జ్ విష్ణు మూర్తి, డీఎస్పీ లు సత్తయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ. ఇన్స్పెక్టర్ బి. రమేష్, కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, భరోసా టీమ్, జిల్లా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాద వాతావరణంలో ఘనంగా కమ్మ వారి వన భోజన మహోత్సవం

- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న తెలంగాణ పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ, ప్రాస మణి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ ఆద్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ లో కమ్మ వారి కార్తీక మాస వన భోజన మహోత్సవం ఆటా పాటలు నడుమ ఘనంగా నిర్వహించారు.. ముందుగా ఉసరి చెట్టు దగ్గర కార్తీక దీపాలు వెలిగించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆటా పాటలు మొదలు పెట్టి కుట్టుంబ సభ్యులతో సరదాగా ఆహ్లాద వాతావరణంలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు .. ఈ కార్యక్రమంలో కోలాటం, భరతనాట్యం సినిమా పాటలతో ఊరూతా లుగించారు.. కార్యక్రమంలో ప్రాస మణి ప్రసంగం హైలేట్ గా నిలిచింది... ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఏసీ చైర్మన్ అరేక పూడి గాంధీ మాట్లాడుతూ కమ్మ వారి సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న షాద్ నగర్ సంఘాన్ని అభినందించారు .. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని దుష్ట శక్తులు కమ్మ వారి పై విషం చిమ్ముతూ కమ్మ వారి నీ ద్రోహులుగా, కబ్జా దారులుగా చూపుతూ సునకానందం పొందుతున్నారు. వీరి పట్ల అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు.. త్వరలో రెండు వందల కోట్ల రూపాయలతో హైదరాబాద్ లో కమ్మ భవన్ నిర్మాణం చేయబోతున్నట్లు చెప్పారు.. ఈ సందర్భంగా బాలానగర్ కు చెందిన గిరిజన బిడ్డ పాట్లావత్ రఘు ఎంబీబీఎస్ చదువు కోసం మహిళా సంఘం సభ్యులు 25000/- రూపాయలు గాంధీ ద్వారా అందజేశారు..

ఈ కార్యక్రమంలో ఖమ్మం నుండి రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి జీవన్, అడుసుమల్లి వేంకటేశ్వర రావు , శంతినగర్ పూర్ణాచందర్ రావు, ప్రాస మణి, కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకటరావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్, సలహాదారులు గుదే వసంతరావు, బండారుపల్లి నాగేశ్వర్రావు, నాయకులు జొన్నలగడ్డ శ్రీను, యర్రాయ్య, రామసుబ్బరావు, హరికృష్ణ, శ్రీను, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవకు పల్లకి, మకర తోరణం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
- షాద్‌నగర్ ప్రముఖ వ్యాపారవేత పలుబట్ల బాలరాజు సమర్పణ
- కార్యక్రమానికి హాజరైన భక్తులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి షాద్ నగర్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త పలబట్ల బాలరాజు స్వామీ పల్లకి, మకర తోరణం సమర్పించారు. నూతన పల్లకి మకర తోరణానికి ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ప్రత్యేక పూజలు నిర్వహించగా పట్టణ ప్రముఖులు పలబట్ల బాలరాజు, సాయిశ్వర్ రెడ్డి, పాత్రికేయులు లట్టుపల్లి మోహన్ రెడ్డి రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, ప్రముఖ వ్యాపారవేత్తలు కిషన్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లకి పూజలను నిర్వహించిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజం నిత్య కళ్యాణం పచ్చతోరణంగా ఉండాలంటే ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు సూచించారు.